# రామనామము

రామనామము రామనామము రమ్యమైనది రామనామము
రామనామము రామనామము రమ్యమైనది రామనామము

జ్ఞానదృష్టిని చూడగలిగిన మాననీయము రామనామము!!
నిరుపమానము నిర్విశేషము నిష్కళంకము రామనామము!!
చూపు నిలిపి భజించువారికి సుఖమునొసగును రామనామము!!
పంచవింశతి తత్త్వములకు మించియున్నది రామనామము!!
రామనామము రామనామము రమ్యమైనది రామనామము
రామనామము రామనామము రమ్యమైనది రామనామము

పంచదశ మంత్రాక్షరములకు ప్రాణకరము రామనామము!!
నాదబిందు కళామయంబగు వేదమంత్రము రామనామము!!
సకలలోకంబుల భరియించెడి సత్యరూపము రామనామము!!
సప్త వ్యసనములను హరించెడి బద్ధసూత్రము రామనామము!!
రామనామము రామనామము రమ్యమైనది రామనామము
రామనామము రామనామము రమ్యమైనది రామనామము

మూడు మూర్తుల జన్మభూమికి మూలదైవము రామనామము!!
పండువెన్నెల కాంతిగల్గిన బ్రహ్మనాళము రామనామము!!
అన్ని రూపంబులను దానై యాడుచున్నది రామనామము!!
అష్టదళముల కమలమందున అమరి యున్నది రామనామము!!
రామనామము రామనామము రమ్యమైనది రామనామము
రామనామము రామనామము రమ్యమైనది రామనామము



PDF created with pdfFactory trial version www.pdffactory.com

శోక మోహ వినాశకరమై చూచుచున్నది రామనామము!!
మూడు నదులను దాటువారికి మోక్షలక్ష్మియు రామనామము!!
ఆది మూల ప్రకృతి గతికి అనాదియైనది రామనామము!!
భజనపరులకు ఎల్ల కాలము బ్రహ్మయజ్ఞము రామనామము!!
రామనామము రామనామము రమ్యమైనది రామనామము
రామనామము రామనామము రమ్యమైనది రామనామము

భక్తవరులకు క్షేమకరమై ప్రబలుచున్నది రామనామము!!
కుశలబుద్ధిని గలిగి దలచిన కోర్కెదీర్చును రామనామము!!
సప్తకోటి మంత్రములకును గుప్తమయినది రామనామము!!
మానసానందము నొసగెడి మౌనమే శ్రీరామనామము!!
రామనామము రామనామము రమ్యమైనది రామనామము
రామనామము రామనామము రమ్యమైనది రామనామము

నరకమను చీకటికి సదమల తరణిబింబము రామనామము!!
విష్ణులోకము శైవలోకము విశ్వమయమగు రామనామము!!
విష్ణుమాయను గెల్చువారికి విశదమగు శ్రీరామనామము!!
నిత్యముక్తికి నిత్యభుక్తికి సత్యవచనము రామనామము!!
రామనామము రామనామము రమ్యమైనది రామనామము
రామనామము రామనామము రమ్యమైనది రామనామము

సర్వమును వ్యాపించియున్నది సత్యముగ శ్రీరామనామము!!
సర్వమును వ్యాపించియున్నది సత్యముగ శ్రీరామనామము!!
రామనామము రామనామము రమ్యమైనది రామనామము
రామనామము రామనామము రమ్యమైనది రామనామము



PDF created with pdfFactory trial version www.pdffactory.com

*keywords: rAma nAmamu, rAma naamamu, ramyamayinadi raama nAmamu, jAnapada SrI rAma padam, SrI rAmuni mIda pATa*



PDF created with pdfFactory trial version www.pdffactory.com